గుట్టలో వైభవంగా అష్టోత్తర శతఘటాభిషేకం

అష్టోత్తర శతఘటాభిషేకంలో భాగంగా కలశాలను తీసుకొస్తున్న ప్రధానార్చకుడు వెంకటాచార్యులు, అర్చకులు

యాదగిరిగుట్ట, అక్టోబర్16 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంతోపాటు అనుబంధ పాతగుట్ట ఆలయంలో సోమవారం స్వాతి నక్షత్ర పూజలు జరిగాయి. స్వామివారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా అష్టోత్తర శతఘటాభిషేకం వైభవంగా నిర్వహించారు. ప్రధానాలయ ముఖ మండపంలో శత కలశాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి జలాలకు ప్రత్యేక పూజలు చేశారు. పంచామృతాలతో పాటు సుగంధ ద్రవ్యాలతో స్వామి వారి అభిషేకించారు. భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. స్వామి, అమ్మవార్లకు నిత్యోత్సవాలు వైభవంగా జరిపారు. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. తిరువారాధన నిర్వహించి ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వామివారికి నిజాభిషేకం, తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టారు. స్వామి, అమ్మవార్లకు ఉదయం సుదర్శన నారసింహ హోమం జరిపారు. అనంతరం మొదటి ప్రాకార మండపంలో స్వామి, అమ్మవార్ల నిత్య తిరుకల్యాణోత్సవం వైభవంగా జరిగింది. సాయంత్రం వెండి మొక్కు జోడు సేవలు, దర్బార్ సేవలో భక్తులు పాల్గొని తరించారు. పాతగుట్ట ఆలయంలో ఆర్జిత పూజలు వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. అనుబంధ శివాలయంలో శివుడి రుద్రాభిషేకం నిర్వహించారు. శరన్నవరాత్రుల్లో భాగంగా అనుబంధ శివాలయంలో గాయత్రీదేవి అష్టోత్తరాలు, సహస్రనామార్చన, కుంకుమార్చన చేశారు. రెండో రోజు అమ్మవారు గాయత్రీదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. స్వామివారిని సుమారు 18 వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలు కలిపి ఆలయ ఖజానాకు రూ.24,41,642 ఆదాయం సమకూరిందని ఆలయ ఈఓ గీత, అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి తెలిపారు.

మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట, అక్టోబర్16 : ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి బీఫామ్ అందుకున్నారు. సోమవారం హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో ప్రభుత్వ విప్‌కు బీఫామ్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ దేశంలో ఇప్పటి వరకు ఏ పార్టీ ఇంత గొప్పగా మ్యానిఫెస్టో విడుదల చేయలేదన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాల్లో వణుకు పుడుతుందన్నారు. చెప్పిన వాటితోపాటు చెప్పనివీ చేసి చూపే గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. ఓటు కోసం కాకుండా ప్రజా శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని మ్యానిఫెస్టో రూపొందించారన్నారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దయతో తప్పకుండా ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపు ఖాయమన్నారు. ఇప్పటికే ఆలేరులో ఎంతో అభివృద్ధి జరిగిందని, మరింత అభివృద్ధి జరుగాలంటే బీఆర్ఎస్‌తో సాధ్యమని ప్రజలు విశ్వాసంతో ఉన్నట్లు చెప్పారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

బీఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు పని చేయాలి

- జడ్పీటీసీ వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు యాదయ్య

సమావేశంలో పాల్గొన్న నాయకులు

మోటకొండూర్, అక్టోబర్ 16 : ఆలేరులో బీఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని జడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొట్ల యాదయ్య, నార్ముల్ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గ్రామశాఖ అధ్యక్షుడు భూమండ్ల సుధీర్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడపగడపకూ తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సమష్టిగా పని చేసి ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీ వచ్చేలా పని చేయాలన్నారు. అలాగే బీఆర్ఎస్ కార్యకలాపాలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్న ముగ్గురుని సోమవారం సస్పెండ్ చేసినట్లు మోటకొండూర్ గ్రామశాఖ అధ్యక్షుడు భూమండ్ల సుధీర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొట్ల యాదయ్య తెలిపారు. సస్పెండైన వారిలో బాల్ద సిద్ధులు, భూమండ్ల శ్రీనివాస్, బాల్ద రామకృష్ణ ఉన్నట్లు చెప్పారు. వంగపల్లి పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎగ్గిడి బాలయ్య, ఎంపీటీసీ పన్నాల అంజిరెడ్డి, బీసీ సెల్ మండలాధ్యక్షుడు గౌరయ్య, మాజీ వైస్ ఎంపీపీ బాల్ద లింగం, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జంగా రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు బురాన్, నాయకులు నర్సింహులు, మల్లేశ్, బాలరాజు, బీరయ్య, మెహన్‌గౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ పరిపూర్ణాచారి

పీహెచ్‌సీ సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించాలి

- డీఎంహెచ్‌ఓ పరిపూర్ణాచారి

మోటకొండూర్, అక్టోబర్ 16 : పీహెచ్‌సీ సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి పరిపూర్ణాచారి అన్నారు. సోమవారం మోటకొండూరు పీహెచ్‌సీని ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి మోజెస్, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు శరత్

యాదగిరిగుట్ట, అక్టోబర్16 : యాదగిరిగుట్ట జడ్పీ హెచ్ఎస్ విద్యార్థి ఆరె యశ్వంత్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శరత్ యామిని తెలిపారు. ఈ నెల 14న సూర్యాపేటలో జరిగిన 67వ ఎస్‌జీఎఫ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అండర్-14 బాలుర విభాగంలో పాల్గొని ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. యశ్వంత్‌ను ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్ కుమారస్వామి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

మోడల్ స్కూల్ విద్యార్థిని శ్రీజ..

బొమ్మలరామారం : మండలంలోని మోడల్ స్కూల్‌లోని జూనియర్ కళాశాలలో చదువుతున్న శ్రీజ ఈ నెల 14న సూర్యాపేటలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వాలీబాల్ అండర్-17 విభాగంలో ప్రతిభ కనబర్చి ఈ నెల 19 నుంచి మహబూబ్‌నగర్‌లో జరిగే వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శోభారాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీజను ఉపాధ్యాయులు అభినందించారు.

మహేంద్ర యువసేన రేణికుంట కమిటీ

రాజాపేట, అక్టోబర్ 16 : మహేంద్ర యువసేన రేణికుంట గ్రామ కమిటీ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుర్రం ఇంద్రకుమార్, ఉపాధ్యక్షులుగా శ్రీలం రాకేశ్‌రెడ్డి, దయ్యాల మల్లేశ్, సెక్రటరీ జనరల్‌గా మాచర్ల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా గరనపల్లె వెంకటేశ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఉమారెడ్డి, కోశాధికారిగా ఆడెపు భరత్‌కుమార్, కార్యదర్శిగా రజినీకాంత్‌ను ఎన్నుకున్నారు.

ప్రతిపక్షాల దిమ్మ తిరిగేలా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

రాజాపేట, అక్టోబర్ 16 : ప్రతిపక్షాల దిమ్మతిరిగేలా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ఉందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరనున్నట్లు తెలిపారు. ఇప్పటికే అనేక పథకాలు అందిస్తున్న సీఎం కేసీఆర్ మరిన్ని ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తామనడం హర్షణీయమన్నారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం తపించే వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండడం రాష్ట్ర ప్రజల అదృష్టమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తుడడంతో తెలంగాణ ప్రజలంతా సీఎం కేసీఆర్‌కు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నాగిర్తి రాజిరెడ్డి, జడ్పీటీసీ చామకూర గోపాల్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్‌రెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్లు అర్కాల గాల్‌రెడ్డి, చింతలపూరి వెంకట్‌రాంరెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు గొటె లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకులు సందిల భాస్కర్‌గౌడ్, గుంటి మధుసూదన్‌రెడ్డి, మోత్కుపల్లి ప్రవీణ్, పల్లె సంతోష్‌గౌడ్, గుర్రం నర్సింహులు, బెడిదె వీరేశం, ఆడెపు శ్రీశైలం, కాకల్ల ఉపేందర్, సట్టు తిరుమలేశ్, జశ్వంత్, కూతురు లింగం, రెడ్డబోయిన రాజు, డొంకెన మహేందర్‌గౌడ్, బిల్లకుదురు రాజు, స్వామి, ప్రభాకర్, నవీన్, బాలకృష్ణ, రాజు, బాబు, సోమలింగం పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటయ్య

ప్రభుత్వ విప్ సునీత గెలుపు ఖాయం

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటయ్య

యాదగిరిగుట్ట, అక్టోబర్ 16 : వచ్చే ఎన్నికల్లో ఆలేరు బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని ఆ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల అయిలయ్య చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. మహిళా నాయకురాలిపై బీర్ల అయిలయ్య మాట్లాడిన తీరు సరైంది కాదన్నారు. 9 ఏండ్లలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు జరిగాయని, అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టో అద్భుతంగా ఉందన్నారు. మహిళలు, పేదలు, వృద్ధులకు సముచిత స్థానం కల్పించినట్లు చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మేడబోయిన కాటంరాజు, రైతుబంధు డైరెక్టర్ మిట్ట వెంకటయ్య, ఎంపీటీసీ కాల్నె అయిలయ్య, సర్పంచ్ తోటకూరి బీరయ్య, బీఆర్ఎస్ బీసీ విభాగం మండలాధ్యక్షుడు కవిడె మహేందర్, ఎరుకల హేమేందర్‌గౌడ్, గుణగంటి బాబూరావుగౌడ్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

షాపు అమ్మబడును
ప్రకాశంబజార్‌లో బోయ్స్& మెన్స్‌వేర్ అతి తక్కువ ధరలో అమ్మబడును . గ్లాస్ ఫర్నిచర్, గ్లాస్‌కౌంటర్స్, 2ACలు,CC Cameras, పార్టీషన్,ఇన్వర్టర్, కలపు.నల్లగొండ.9247272429
.NLG-

మాగాని పొలం అమ్మబడును
నాయకన్ గూడెం చెర్వుకింద 5 ఎకరాల మాగాని అమ్మకానికి కలదు. హైవేకి 2వ బిట్టు Cont. No.9848773929, హైవే నుండి దారి కలదు.
NLG-310702

WANTED
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబీ కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	చౌటుప్పల్ : 9182777638